పొద్దు క్రుంగబోతోంది. సుబ్బు ఓ బండ రాయిని చేతిలోకి తీసుకొని ప్రసాద్‌బాబు వాళ్ళ గోడ దగ్గరగా నడిచాడు. వున్న బల మంతా ఉపయోగించి చేతిలో బండతో గోడను పొడుస్తూ కూర్చున్నాడు. చిన్న చిన్న సిమెంటు పెచ్చులు ఊడిపడుతుందే కానీ, గోడ మాత్రం అలానే వుంది.

రాళ్ళు మార్చి మార్చి తీసుకొని కసికొద్దీ గోడను పొడుస్తున్నాడు. ఆ గోడను ఎలా అయినా పడగొట్టాలి. అది అతడి కసి, కోపం, అగ్ని. అతడి చిన్న చేతులకు బలం రావాలి మరి. ఆ రాళ్ళు పదునెక్కాలిమరి. ★

# అబద్ధం ఖరీదు



పాలకూర పీతాలత

సత్యమూర్తి ఆ ఆఫీసులో గుమాస్తా. వాళ్ళ ఆఫీసరు దూర్వాసరావు. పేరుకు తగ్గట్టే మహాకోపిష్టి. ఆయనతో ఎవ్వరూ బొంకలేరు. ఒకవేళ బొంకిన బొంకులు బయటపడితే, ఆ వ్యక్తిని మరి వదలడు.

సత్యమూర్తికి హాయిగా ఓ పదిహేను రోజులు సెలవుపెట్టి ఇంటిదగ్గర గడపాలని వుంది. సెలవుకు కారణం కన్పించలేదు. పైగా దూర్వాసరావు అన్నీ పరిశీలించి నిజం అయితేనూ. అవసరం అయితేనూ మాత్రమే సెలవు ఇస్తాడు.

పులిబోనులాంటి ఆఫీసరు గదిలోకి మేకలాగ జొరబడ్డాడు సత్యమూర్తి. చేతిలో సెలవు దరఖాస్తుతో. కజిన్‌సిస్టర్ పెళ్ళి అనీ సొంతసోదరులు లేనికారణంగా అన్న తనే అయి పెళ్ళిజరిపించాలనీ రాశాడు. ఆఫీసరు గారి ముఖంలోకి ఆత్రంగా చూశాడు.

"పెళ్ళికి అన్నాళ్ళు ఎందుకోయ్? ఎక్కడ పెళ్ళి? మీ ఊరు వరంగల్‌లోనేనా? ఈ హైద్రాబాద్‌కు నాల్గు గంటల ప్రయాణం. ఒక వారం ఇస్తాను సెలవు. అంతే" అన్నారు దూర్వాసరావుగారు.

సత్యమూర్తి తన తెలివికి సంతోషం చాటు. "మేరేజ్ ఎట్ భోపాల్" అని రాశాడు దరఖాస్తులో. అది చూపిస్తూ "ఆలోచించండి సార్, ప్రయాణానికే టైం పట్టేస్తుంది. పైగా బాధ్యతలన్నీ నావే" అన్నాడు.

"రేపు చెప్తాలే" అని వాయిదా వేశారు దూర్వాసరావు.

ఆ మర్నాడు సత్యమూర్తిని తన గదికి పిల్చి ఇలా అన్నారు దూర్వాసరావు—

"నీ సెలవు గ్రాంట్ చేశానోయ్ పదిహేను రోజులు. నువ్వు వెళ్ళేముందు మా ఇంటికి ఒకసారి రా! భోపాల్‌లో మా అన్నయ్య వున్నాడు. అడ్రస్ యిస్తాను. నేనిచ్చే ఒక ప్యాకట్టు అతనికి ఇయ్యి. నువ్వు వచ్చేటప్పుడు ప్రస్తుతం అక్కడ వున్న మా చిన్న అబ్బాయిని నీతో తీసుకు వచ్చెయ్యి. వాడికి ఎనిమిదేళ్ళు.... నీకు తెల్సుగా, ఒక్కడూ రాలేడని. నిన్ను తీసుకురమ్మంటున్నాను. మా అన్నయ్య నాకోసం కొన్ని వస్తువులు కొనిస్తాడు. అవి కూడా తీసుకురా. నువ్వు వెళ్ళేది రేపు కనుక ఈ సాయంత్రం మా ఇంటికి రా!"

పదిహేను రోజులు సెలవు సంపాదించాలని అబద్ధం ఆడి, హాయిగా వరంగల్‌లోనే ఉందామనుకున్నాడు. ఈ పెళ్ళి గురించి చెప్పింది కూడా అబద్ధమే. ఈ అబద్ధాన్ని ఒప్పుకునే ధైర్యం లేదు. డబ్బు ఖర్చు పెట్టి భోపాల్ వెళ్ళి తిరాలి కాబోలు అక్కడ తనకి పని లేకపోయినా! తల తిరిగింది. అంతవరకూ నిల్చున్న సత్యమూర్తి ఓ కుర్చీలో కూలబడ్డాడు. ❁

ఉచితం ఉచితం ఉచితం

**తెల్ల మచ్చలు**

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మం వలె మండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address:

Samaj Kalyan (R. L. 78)
(P. o.) Katri Sarai (Gaya)

డా॥ పి.వి.కె.రావ్, B.A., సెక్స్‌స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ - వైద్యాచార్య. హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగముచిన్నదగుట, శీఘ్రస్కలనము-శుక్ల నష్టము. మఱి రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావు స్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700

SUVARNA

రు. 5000/- విలువగల బహుమతులు గెలవండి. ఎంట్రీ ఫీజు లేదు

బహుమతులు: వాచీలు, కెమెరాలు, టేపు రికార్డర్, రికార్డ్ ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్. ఏదో ఒక బహుమతి. కన్సొలేషన్ బహుమతి: 4 బాండ్ సూపర్ మోడల్ ట్రాన్సిస్టర్ తగ్గింపు ధరపై రు. 165/-. ఇతర వాటితో వేరుగా వున్నదానికి మొదటి బహుమతి. అదేవిధంగా వున్నదానికి కన్సొలేషన్ బహుమతి ఇవ్వబడును. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు న్యాయరీత్యా చట్టబద్ధమైనది.

సహాయమునకు 58

| | | | |
|---|---|---|---|
| 7 | 22 | 19 | 10 |
| 17 | 12 | 13 | 16 |
| 14 | 15 | 18 | 11 |
| 20 | 9 | 8 | 21 |

నిబంధనలు: తెల్లకాగితముపై 16 గడులను నమూనాలో వున్నవిధంగా తయారుచేసి 8 (ఎనిమిది) నుండి 23 (ఇరవైమూడు) వరకుగల అంకెలను ఒకేసారి మాత్రమేవాడి ఎటుకూడినా మొత్తం 62 (అరవై రెండు) వచ్చునట్లు వేయాలి. బహుమతి గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లెటర్‌లో తెలియపర్చినవిధంగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. జ్యూరిస్ డిక్షన్‌లో ఢిల్లీలో మాత్రమే. మా కార్యాలయమునకు మొదటగాచేరిన ఎంట్రీకు రు. 101/- ప్రత్యేక బహుమతి ఇవ్వబడును. ముగింపు తేది : 30-8-78

ALPINE AGENCIES (WA-30) Geeta Colony, Delhi. 110031,